## 706

చాయ: మద్యపానము దరికి బోకండి

స్త్రీల మైత్రిలో చేర రారమ్మా–శ్రీ యేసుప్రభుని శ్రేయ మొప్పుగ కొలువ రారమ్మ
స్త్రీల సేవను ప్రేమతో గొని చాలా దయతో చేర దీసి మేలు చేసి యాదరించిన
యేసు పేరట సేవచేయును ॥స్త్రీల మైత్రితో॥

1. భక్తురాండ్రగు స్త్రీల పరిచర్యన్ – ప్రభు యేసు ధరలో మక్కువ తో యంగీకరించెనుగా శక్తి గల యా రక్షకుండు – యెక్కువగు యాదరణ జూపి తక్కువగు మన స్త్రీల స్థితినిల యుక్తముగ బహు యుద్ధరించెను॥స్త్రీల మైత్రితో॥
2. స్త్రీలు అందరు సేనగా చేరి – స్థిరమైన మైత్రిలో – మేలుగా రక్షకుని గొనియాడె – వీలుగా మన దేశమునకు పాలు మాలక సేవ చేసి – చాలగా మన యేసు ప్రేమను చక్కగా ప్రత్యక్షపర్చును ॥స్త్రీల మైత్రిలో॥
3. దక్షిణిండియా సభలో నున్నట్టి – స్త్రీలంత గూడి – ఏకమగు సహవాసమందుండి – దీక్షతో ప్రార్థనల యందు – సేవ యందు సాక్ష్యమందు – రక్షకుండగు యేసు శక్తిని స్పష్టముగ నిలచాటి చూపకు ॥స్త్రీల॥

– రెవ .కొంగర సామ్యేల్ సంజీవి

## 707

ఛాయ :నేను నీ వాడను దేవ నిక్కంబుగా దేవ వేడుచు నుంటిమి – స్త్రీల మైత్రిని – దేవ వర్ధిల్ల జేయుమీ

1. స్త్రీ మైత్రిలో జేరు స్త్రీల నందరి కృపతో చాల దీవెనలిచ్చి చక్కగా నడిపించు ॥దేవా॥
2. ప్రార్థనలయందు – ప్రభువుసేవయందు సార్థకముగ నీకై సాక్ష్యమిచ్చుట యందు ॥దేవా॥
3. మాటయందును మరియు – మేటి కార్యములందు తేట క్రైస్తవ బ్రతుకు – చాటి చూపుట కొరకు ॥దేవా॥
4. పరిశుద్ధ వివాహ పవిత్రతను ఎరిగి మరణాంత మగుదనుక స్థిరముగ జీవించ ॥దేవా॥



5. పిల్లలందరిన్ ప్రభువు భయమునందున బెంచ తల్లులందరి కెపుడు – తగు సాయమియ్యను ॥దేవా॥

– రెవ .కొంగర సామ్యేల్ సంజీవి

## 708

పల్లవి :అసతోమా సద్గమయా తమ సోమా జ్యోతిర్గమయా మృత్యోర్మా అమృతంగమయా – సదయా ప్రియ యేసయ్యా సరి – రిగ – గమ – మద స గమదనిస – గమదనిస – గమదనిస ॥అసతోమా॥

1. నీవే నా స్వర్గమయా – నీవే నా మార్గమయా – నీవే నా జ్యోతివయా – నీవే నా నీతివయా సరిగ – రిగమ – గమద – మదని – దనిస గమదనిస గమదనిస ॥అసతోమా॥
2. నీవే నా సత్యమయా – నీవే నా జీవమయా నీవే నా సర్వమయా – శ్రీ యేసయ్యా– శాంతిమయా సరిగ – రిగమ – గమద – మదని – దనిస గమదనిస – గమదనిస – గమదనిస ॥అసతో॥

– ఆచార్య ఆరాన్కేమూర్తి

## 709

తూర్పు నుంచి పడమర – ఉత్తర దక్షిణ దిశలు యేసురాజు పరిమళ – సువాసనలు గుబాళించెను ॥తూర్పు॥

1. మహిమ ఘనత శక్తులెల్ల మహారాజు యేసు వశము యేసు నందే ...కృపా పుష్పరాసుల వసంత శోభ..... ॥తూర్పు॥
2. హల్లెలూయ పాటలకు...ఉల్లము ఝల్లని పొంగును రారె యేసునిరక్షణ కోరే .. భూ ప్రజలారా .. ॥తూర్పు॥

– ఆచార్య ఆరాన్కేమూర్తి